BLUE PRINT - TELUGU TELANGANA (089)

CLASS - X , FOR THE ACADEMIC YEAR 2021 -22

# TERM –2 BLUE PRINT

MAX MARKS - 40 TIME: **2 hrs**

| ss | బోధనాంశములు/ పాఠ్యాంశములు | ప్రశ్నల విధానం | ప్రశ్నల సంఖ్య | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | అపరిచిత గద్యాంశము | సంక్షిప్త జవాబు ప్రశ్నలు | 3<br>3X2=6 | 6మా |
| 2. | వ్యాకరణం | సంక్షిప్త జవాబు ప్రశ్నలు | పర్యాయపదాలు 1X2=2<br>ఛందస్సు 1X2=2<br>సమాసాలు 1X2=2<br>జాతీయాలు 1X2=2<br>సామెతలు 1X2=2 | 10మా |
| 3. | పాఠ్యాంశం నుండి ప్రశ్న జవాబులు ( గద్య భాగం నుండి ) | సంక్షిప్త జవాబు ప్రశ్నలు | 2 OUT OF 4<br>2X 2 = 4 | 4మా |
| 4. | పాఠ్యాంశం నుండి ప్రశ్న జవాబులు ( గద్య భాగం నుండి ) | వ్యాసరూప జవాబు ప్రశ్నలు | 1 OUT OF 2<br>1X 4 = 4 | 4మా |
| 5. | పాఠ్యాంశం నుండి ప్రశ్న జవాబులు ( పద్య భాగం నుండి ) | ప్రతిపదార్థం | 1 OUT OF 2<br>1X 4 = 4 | 4మా |
| 6. | పాఠ్యాంశం నుండి ప్రశ్నజవాబులు ( పద్య భాగం నుండి ) | వ్యాసరూప జవాబు ప్రశ్నలు | 1 OUT OF 2<br>1X4 = 4 | 4మా |
| 7. | ఉపవాచకం నుండి ప్రశ్నలు | ప్రశ్నలు | 1 OUT OF 3<br>1X 4 = 4 | 4మా |
| 8. | ప్రక్రియలు (1.లేఖా రచన, 2.దినచర్య,3.వార్తారచన) | ప్రక్రియ | 1 OUT OF 3<br>1X 4 = 4 | 4మా |
| | మొత్తం ప్రశ్నలు మరియు మార్కులు | | 15 | 40 మా |

## TEXT BOOK: SINGIDI – 2

SAMPLE QUESTION PAPER - TERM – 2

TELUGU TELANGANA (089)

CLASS - X - 2021 -22

MAX MARKS - 40 TIME: 2hrs.

*GENERAL INSTRUCTIONS:*

1. *This Question paper contains 4 sections. A, B,C and D. All questions are compulsory and to be written in answer sheet only.*
2. *Section A has 1 Question with 3 inner questions. Attempt all 3 Questions. (6marks)*
3. *Section B has 1 Question with internal choice. Attempt any one (1) Question. (4marks)*
4. *Section C has 5 Questions with internal choice. Attempt all 5 Questions (10marks)*
5. *Section D has 5 Questions with internal choice. Attempt All 5 Questions. (20marks)*
6. *Read the instruction given in the main question before writing the answer.*

1. ఈ ప్రశ్నపత్రం 4 విభాగాలను కలిగి ఉంటుంది. **ఎ,బి,సి** మరియు **డి**. అన్ని ప్రశ్నలకు జవాబులు సమాధాన పత్రంలో మాత్రమే వ్రాయాలి.

2. **ఎ** విభాగం లో 1 ప్రశ్నలో 3 అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 3 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. (6 మార్కులు)

3. **బి** విభాగం అంతర్గత ఎంపికతో 1 ప్రశ్నను కలిగి ఉంటుంది. ఏదైనా ఒక (1) ప్రశ్నకు జవాబు వ్రాయాలి. (4 మార్కులు)

4. **సి** విభాగం లో అంతర్గత ఎంపికతో 5 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. (10 మార్కులు)

5. **డి** విభాగం లో అంతర్గత ఎంపికతో 5 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. (20 మార్కులు)

6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

<u>విభాగము – ఎ</u>

<u>(అవగాహన – ప్రతిస్పందన)</u>

**I. ఈ క్రింది గద్యాంశమును చదివి, దాని ఆధారంగా క్రింద ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను ఒకటి లేదా రెండు వాక్యాలలో మీ జవాబు పత్రంలో రాయండి.**

3X2 = 06 **మా**

హిందూ మహాసముద్ర ప్రాంతంలోని సీషెల్స్, మారిషస్, శ్రీలంక దేశాల్లో భారత ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల చేపట్టిన పర్యటన వ్యూహాత్మకంగా కీలకమైంది. ఈ సౌహార్ద్రయాత్ర ద్వైపాక్షిక సంబంధాల్ని మరింత పెంచడంలో ఓ ముందడుగనే చెప్పాలి. భారత్‌కు ఇరుగు పొరుగు ప్రపంచంతో సంబంధాల్ని సుసంపన్నం చేసుకోవడానికి, స్నేహహస్తం అందుకోవడానికి ప్రధాని పరితపిస్తున్న తీరు ప్రశంసనీయం. ఓవైపు హిందూ మహాసముద్ర ప్రాంతంలో తిష్టవేసిన చైనా ఆధిపత్యానికిఅడ్డుకట్ట వేసి దక్షిణాసియాలో భారత్‌కున్న ప్రాధాన్యాన్ని మరింత ఇనుమడింపజేయడంలో తనదైన దౌత్య పాటవాన్ని ప్రదర్శించడంలో ప్రధాని అనుసరిస్తున్న తీరు అమోఘం.

భారత ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల హిందూ మహాసముద్ర ప్రాంత దేశాలైన శ్రీలంక, సీషెల్స్, మారిషస్ పర్యటన వెనుక ఉన్న ఉద్దేశం ప్రత్యేకించి హిందూ మహాసముద్ర ప్రాంతంపై మారీటైమ్ పవర్ పునరుద్ధరణకే అని భావించొచ్చు. సీషెల్స్, మారిషస్ దేశాల్లో ఇందిరాగాంధీ అనంతరం పర్యటించిన ప్రధాని మోడీ మాత్రమే. 1987లో ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీలంకలో పర్యటించగా, ఆ తర్వాత కాలంలో అక్కడ పర్యటించిన ప్రధాని కూడా మోడీయే. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సైనిక కార్యకలాపాల విస్తరణతో పాటు ఆర్థిక సంబంధాల్ని మెరుగు పరచు కోవాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలతో చైనా గడచిన దశాబ్ద కాలంలో ఆర్థిక సంబంధాల్ని మెరుగుపరచుకొంది. 2013 లో శ్రీలంక, మారిషస్ దేశాలకు సంబంధించి భారత్ తర్వాత రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా నిలిచింది. దశాబ్దానికి ముందు శ్రీలంక వాణిజ్యంలో చైనా వాటా 3 శాతం కాగా ప్రస్తుతం అది 11 శాతానికి చేరింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత్‌కు పెద్ద పొరుగు దేశం శ్రీలంక. గత పదేళ్ల కాలంలో మహీంద్ర రాజపక్సే హయాంలో చైనా వైపే

మొగ్గు చూపింది. ఇప్పుడు మైత్రిపాల సిరిసేన నాయకత్వంలో ఆ దేశం భారత్‌తో స్నేహహస్తాన్ని అందుకోవాలని ఆశిస్తోంది. సముద్ర జలాల భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో సహకారానికి ఉవ్విళ్లూరుతోంది.

**<u>ప్రశ్నలు</u>**

1. భారత ప్రధాని చేస్తున్న ప్రశంసనీయమైన ప్రయత్నం ఏమిటి?
2.భారతప్రభుత్వం గుర్తించిన ఆవశ్యక విషయాలు ఏమిటి? ఏప్రాంతంలో?
3. శ్రీలంక ప్రభుత్వం భారత్ నుండి ఎటువంటి సహాయం కోరుకుంటోంది?

## <u>విభాగము – బి</u>

## <u>(స్వీయరచన)</u>

II. **ఈక్రింద ఇవ్వబడిన మూడు ప్రక్రియలలో ఒకదానికి జవాబు రాయండి**. 1X4 = 04

**<u>అ) దినచర్య</u>**

నీ పేరు సాకేత్ నవంబర్ 2 న జరగనున్న ఎన్నికలకై ప్రచారాలు జోరుగా సాగుతున్న సమయంలో ప్రముఖ నాయకులు వస్తున్న సమయంలో ట్రాఫిక్ ను ఎక్కడికక్కడ నిలిపి వేశారు. ఆ ట్రాఫిక్ లో చిక్కుకుని ఇంటికి ఆలస్యంగా చేరుకున్న నీకు ఎలాంటి భావం కలిగిందో వివరిస్తూ దినచర్య రూపంలో నూరు పదాలు రాయండి.

**<u>ఆ) వార్తా నివేదిక</u> ( అన్ని ఆధారాలను తప్పని సరిగా ఉపయోగించాలి)**

నీ పేరు రోహన్. మహబూబ్ నగర్ లో నివసిస్తున్నావు. మీ ప్రాంతంలో రైతుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రైతులు తమ సమస్యలను చర్చించి, తగిన పరిష్కారాలు సూచించారు. ఆ సమావేశం నీవు చూడటం జరిగింది. ఈ కింది ఆధారాలతో నమస్తే తెలంగాణ దినపత్రికకు నూరు పదాల్లో వార్తా నివేదిక తయారు చేయండి.

**ఫిబ్రవరి**-10 – **మహబూబ్ నగర్ – రైతుసంఘం – భవనం – రైతుల సమావేశం –రైతులు – సమస్యలు – వర్షాభావం – అతి వృష్టి – చెరువుల పూడిక**

**– సకాలంలో మంచి విత్తనాలు – పంటలకు నీటి సరఫరా – కలెక్టర్ హామీ – నెరవేర్చలేకపోవడం –రైతుల ఆత్మహత్యలు – సానుకూలంగా స్పందించడం- ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం.**

**ఇ) <u>లేఖారచన</u>**

మంచి నీటి కొరత వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ తగిన చర్యలు చేపట్టమనికోరుతూ పురపాలక సంఘ అధ్యక్షునికి లేఖ రాయండి.

## <u>విభాగము – సి</u>

## <u>(వ్యాకరణము)</u>

III. **ఈ క్రింది వానిలో ఒక వాక్యం నుండి సరైన పర్యాయపదాలు గుర్తించి రాయండి.**

1X2 = 02

1. బంగారం అంటే అందరికీ ఇష్టం. కనకం కొనడానికి అందరూ ఆసక్తి చూపుతారు. ఆ హేమంతో స్వర్ణ కారుల వద్ద పసిడి ఆభరణాలు చేయించుకొని ధరిస్తారు.
2. తెలంగాణా రైతాంగ పోరాటం చాలా విశిష్టమైనది. స్త్రీబాల వృద్ధులు కదనంలో పాల్గొని, సమర శంఖం పూరించారు. ఆ యుద్ధంలో ఎందరో ప్రాణత్యాగాలు చేసారు.

IV. **ఈ క్రింది వానిలో ఒక పద్యపాదానికి గురు లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఆ పద్య నియమాలను మీ జవాబు పత్రంలో రాయండి.** 1X2 = 02

1. రెండవ సాటి దైవమిక లేఁడనుచున్ గడకట్టి భేరికా
2. అనిదం పూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

V. **ఈ క్రింది సమాసములలో ఒక దానిని స్వీకరించి అడిగిన విధంగా జవాబును మీ జవాబు పత్రంలో రాయండి.** 1X2 = 02

1. శక్తియుక్తులు – సమాసము పేరు మరియు లక్షణము రాయండి?
2. నాలుగు ముఖములు కలవాడు – ఈ విగ్రహ వాక్యాన్ని సమాసంగా మార్చి దాని లక్షణము రాయండి?

VI. **ఈ క్రింది జాతీయాలలో ఒక దానికి అర్థం రాసి స్వంత వాక్యంలో ప్రయోగించండి.** 1X2 = 02

1. పీడవదలడం
2. ప్రాణం పోయు

VII.**ఈ క్రింది సామెతలలో ఒక దానికి అర్థం లేదా సందర్భాన్ని రాయండి.**

1X2 = 02

**1.** ఉన్నఊరు కన్నతల్లితో సమానం.
**2.** ఎవరికివారే యమునా తీరే.

**<u>విభాగము – డి</u>**

**<u>(సాహిత్యము)</u>**

VIII. **ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి** 3, 4 **వాక్యాలలోజవాబు రాయండి**. 2X2 = 04

1. ఆజంఖాన్ ఎవరు ?ఆయన గొప్పతనం ఏమిటి?
2. తెలంగాణా ఏర్పాటు జాతిచరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకున్నారు?
3. సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి దీనిని సమర్థిస్తూ రాయండి?
4. ఈనాడు పట్టణాల్లో జనాభా అధిక మవ్వడం వల్ల కలిగే ఇబ్బందులు ఏమిటి?

IX. **ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రమైన జవాబు రాయండి**. 1X4 = 04

1. సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు?
2. "గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు" అనడానికి కారణాలేవి?

X. **ఈ క్రింది పద్యాలలో ఒక దానికి అన్వయ క్రమంలో ప్రతి పదార్థాలు రాయండి.**

1X4 = 04

1. ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండం గుహల్గల్గవో
చీరానీకము వీధులం దొరకదో, శీతామృత స్వచ్ఛవాః
పూరంబేరుల బారదో, తపసులం బ్రోవంగ నీవోపవో
చేరంబోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా !

2. వేద పురాణ శాస్త్ర పదవీ నదవీయసి యైన పెద్ద ము
త్తైదువ కాశికానగర హాటక పీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా! యిటు రమ్మని పిల్చె హస్త సం
జ్ఞా దర లీల రత్న ఖచితా భరణంబులు ఘల్లు ఘల్లనన్ !

XI. **ఈ క్రింది ప్రశ్నలలో** ఒకదానికి **సమగ్రమైన జవాబు రాయండి.** 1X4 = 04

1. కోపం వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి రాయండి.
2. శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించండి?

XII. **ఈ క్రింది ఉపవాచక ప్రశ్నలలో** ఒకదానికి **సమగ్రమైన జవాబు రాయండి.**

1X4 = 04

1. రామరావణ యుద్ధాన్ని గురించి రాయండి.
2. హనుమంతుడు శ్రీరాముని గుణగణాలను సీతాదేవికి నివేదించిన విధం చెప్పండి.
3. వాలిసుగ్రీవుల మధ్య గల వైరాన్ని గురించి రాయండి.

****************